| Article Date | Headline / Summary | Publication |
|---|---|---|
| 14 Jul 2024 | Take add on covers for car safety in Monsoon | Andhra Prabha |




## వర్షాకాలంలో కార్ల భద్రతకు..

# యాడ్ఆన్ కవర్లు తీసుకోవడం మేలు

**ముంబై :** వర్షాకాలంలో కార్ల యజమానులు ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. వర్షాల మూలంగా నీరు నిలవడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతుంటాయి. వర్షాకాలంలో కార్ల యజమానులు రానున్న నష్టం నుంచి రక్షించడం గురించి కూడా ఆలోచించాలని బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ మోటార్ డిస్ట్రిబ్యూషన్ హెడ్ సుభాషిష్ మజుందర్ కరారు. వర్షాకాలం సమస్యల నుంచి రక్షణ పొందడానికి సహాయపడే నిర్దిష్ట ఇన్సూరెన్స్ కవర్లను ఎంచుకోవడం, కీలకమైన ఇంజిన్ ప్రొటెక్షన్ కవర్‌తో సహా మీ కారును వర్షాకాలం కోసం సిద్ధం చేయడానికి అవసరమైన కవర్లు చాలా ఉన్నాయని ఆయన తెలిపారు.

### ఇంజిన్ ప్రొటెక్షన్ కవర్...

వర్షాకాలంలో నీరు ఎక్కువగా నిలిచి ఉన్న ప్రాంతాల మీదుగా తరచుగా ప్రయాణం చేస్తున్నట్లయితే, కారు ఇంజిన్ దెబ్బతినవచ్చు. నీరు ఇంజిన్‌లోకి ప్రవేశించవచ్చు. స్టాండర్ట్ కార్ ఇన్సూరెన్స్ పాలసీలు సాధారణంగా కవర్ చేయని తీవ్రమైన నష్టానికి ఇది దారితీయవచ్చు. ఇంజిన్ ప్రొటెక్షన్ కవర్ అటువంటి సందర్భాల నుంచి రక్షించడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. నీరు ప్రవేశించడం, లేదా హైడ్రస్టాటిక్ లాక్ కారణంగా ఇంజిన్, దాని భాగాలు తెబ్బతిన్నట్లయితే, వాటి మరమ్మత్తు, లేదా భర్తీ కోసం ఈ యాడ్ ఆన్ కవర్ ఆర్ధిక రక్షణ అందిస్తుందని సుభాషిష్ మజుందర్ తెలిపారు. వేల రూపాయలు లేదా లక్షల రూపాయల వరకు ఖర్చు అయ్యే ఇంజిన్ మరమ్మత్తులను పరిగణనలోకి తీసుకున్నట్లయితే ఈ కవర్‌ను వర్షాకాలంలో కారు యజమానులు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు.

### జీరో డిప్రిసియేషన్ కవర్...

ఏదైనా ఇతర ఆస్తి లాగానే, కార్లు కూడా కాలానుగుణంగా డిప్రిసియేషన్‌కు గురవుతాయి. ఈ కారణంగా మీ కారు విలువ కాలం గడిచే కొద్దీ తగ్గుతుంది. వర్షాకాలంలో జారే రోడ్లు, సరిగా కనిపించకపోవడం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుంది. క్లయిమ్ సందర్భంలో మార్చబడిన భాగాలతో డిప్రిషియేషన్‌ను స్టాండర్ట్ ఇన్సూరెన్స్ పాలసీ పరిగణిస్తుంది. ఫలితంగా చెల్లింపు మొత్తం తక్కువగా ఉంటుంది. డిప్రిషియేషన్ కోసం ఎటువంటి మినహాయింపు లేకుండా దెబ్బతిన్న భాగాలను మార్చడానికి అయ్యే పూర్తి ఖర్చును జీరో డిప్రిషియేషన్ కవర్ అందిస్తుంది. అంటే అదనపు ఖర్చుల కోసం మీ స్వంత డబ్బును మీరు వెచ్చించవల్సిన అవసరం ఉండదు. ఇవి మనశ్శాంతిని, పూర్తి ఆర్థిక రక్షణను అందిస్తుంది.

### రోడ్‌సైడ్ అసిస్టెన్స్ కవర్...

వర్షాకాలంలో బ్రేక్‌డౌన్ అవ్వడం లేదా యాక్సిడెంట్ కారణంగా చిక్కుకుపోవడం అత్యంత సాధారణంగా జరుగుతుంది. ఒక రోడ్‌సైడ్ అసిస్టెన్స్ కవర్‌తో సహాయం కేవలం ఒక కాల్ దూరంలో ఉంటుంది. ఈ యాడ్ ఆన్ టోయింగ్, ఫ్యూయల్ డెలివరీ, బ్యాటరీ జంప్ స్టార్ట్, స్వల్ప మరమ్మత్తులు వంటి సేవలను అందిస్తుంది. ఈ కవర్‌తో మీరు వర్షంలో చిక్కుకుపోవడం వల్ల ఏర్పడే ఒత్తిడి, అసౌకర్యాన్ని నివారించవచ్చు, మీ గమ్యస్థానాకి సురక్షితంగా చేరుకోవచ్చు.

### కన్జ్యూమబుల్ కవర్...

వరదనీరు చేరిన రోడ్లు, భారీ వర్షాల వల్ల మీ కారులో ఇంజిన్ ఆయిల్ బ్రేక్ ఆయిల్,లూబ్రికెంటలు, నట్లు, బోల్టులు వంటి మరెన్నో కన్జ్యూమబుల్ వస్తువులు తరచుగా అరుగుదలకు గురికావచ్చు.స్టాండర్డ్ ఇన్సూరెన్స్ పాలసీలు ఈ కన్జ్యూమబుల్ వస్తువుల ఖర్చును కవర్ చేయవు. కన్జ్యూమ బుల్స్ కవర్ ఈ వస్తువులను మార్చడానికి లేదా తిరిగి వేయడానికి అయ్యే ఖర్చును కవర్ చేస్తుంది. వర్షాకాలంలో కారును సరైన స్థితిలో ఉండేలా చూస్తుంది.

### టైర్ ప్రొటెక్షన్ కవర్...

సాధారణంగా వర్షాకాలంలో రోడ్లు గుంతలతో నిండి ఉంటాయి. అందువల్ల టైర్ దెబ్బతినే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. చీలిపోయిన, పేలిపోయిన లేదా ఉబ్బడం కారణంగా దెబ్బతిన్న టైర్లను మరమ్మత్తు చేయడానికి లేదా మార్చడానికి అయ్యే ఖర్చును టైర్ ప్రొటెక్షన్ కవర్ భరిస్తుంది. ప్రీమియం టైర్ల ఖర్చు అధికంగా ఉన్నందు వల్ల ఈ కవర్ చాలా ప్రయోజకరంగా ఉంటుంది. మీరు కారు టైర్లు వర్షాకాలంలో అంతా సరైన స్థితిలో ఉండేలా నిర్ధారిస్తుంది. మీరు వర్షాకాలంలో సిద్ధమయ్యేటప్పుడు, కారును రక్షించడానికి క్రియాశీల చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. అనివార్యమైన ఇంజిన్ ప్రొటెక్షన్ కవర్‌తో సహా అవసరమైన ఈ ఇన్సూరెన్స్ కవర్‌లను ఎంచుకోవడం ద్వారా మీరు వర్షాకాలంలో ఊహించని సవాళ్ల నుంచి మీ వాహనాన్ని రక్షించుకోవచ్చని సుభాషిష్ మజుందార్ సూచించారు. అంతె కాదు ఈ రోజు ఇన్సూరర్లు ఎలక్ట్రికల్, మెకానికల్ బ్రేక్‌డౌన్, మినహాయింపు మాఫీ వంటి వివిధ ఇన్ బిల్ట్ ఫీచర్లను కలిగి ఉన్న యాడ్ ఆన్‌లను కూడా అందిస్తున్నారు. ఇన్సూర్ చేయబడిన వ్యక్తికి అనేక ఇతర ఆసక్తికరమైన ఫీచర్లతో పాటు ఒకేసారి అనేక నష్టం, డ్యామేజీలను నివేదించడానికి సౌలభ్యం అందిస్తున్నారు. స్వల్ప కవరేజ్ ఇచ్చే అనేక ఇన్సూరెన్స్ కవర్లను ఎంచుఉనే అవసరాన్ని ఇటువంటి యాడ్ ఆన్‌లు నివారిస్తాయి, ఇన్సూరెన్స్ చేయబడిన వ్యక్తికి ఆందోళన లేకుండా చేస్తాయి. ఇవి ఆర్థిక రక్షణను అందించడమే కాకుండ మీరు వర్షాకాలంలో రోడ్లపై ధైర్యంగా తిరిగేలా చూస్తాయి. గుర్తుంచుకోండి సురక్షితంగా, ఆందోళన లేకుండా వర్షాకాలాన్ని ఆనందించడా నికి సురక్షితమైన కారు ముఖ్యం. మీ కారు కోసం సరైన కవర్లు తీసుకుని వర్షాకాలం కోసం సంపూర్ణంగా సిద్ధం కాండి.